# పాదయాత్ర

'లలలా లాలా...లలలా లాలలా' అని ఈల వేసుకుంటూ షెల్ఫులో వున్న ఆరు చదరపు అంగుళాల అద్దంలో తన ఇరవై చదరపు అంగుళాల మొహాన్ని చూచుకుంటూ తల దువ్వుకుంటున్నాడు శేషగిరి.

వంటింటోంచి వచ్చిన సరోజ బెడ్ రూం గుమ్మందగ్గర నుంచుని శేషగిరిని వీక్షిస్తోంది.

గిరి దువ్వుకోవడం పూర్తయింది. అద్దంలో, తన దుస్తులనూ, మొహాన్ని, తెగ చూచుకుంటున్నాడు. సరోజకు నవ్వొస్తోంది.

పాంట్‌లోకి వున్న చొక్కా మీద నడుముదగ్గర మడతలు లేకుండా చేయాలని చేతితో సర్దుతూ ఆ అద్దాన్ని వేర్వేరు ఎత్తులలోవుంచి అందులో నడుముభాగాన్ని చూడడానికి ప్రయత్నిస్తున్నాడు. కాని అద్దం అందుకు ఒప్పుకోలేదు.

సరోజ ఫక్కున నవ్వింది.

గిరి తిరిగిచూచాడు. "దీన్తో లాభంలేదు. వేరే పెద్ద అద్దం కొనేయాల్సిందే." అంటూ అద్దంవైపు తిరిగాడు.

"స్వామీ."

"అయ్!"

"చిన్న మనవి."

"తారీఖు ఇరవై ఎనిమిది...మనవులన్నీ మాసురోజు లాగాలి."

"ఆర్థిక సంబంధం కాదు..."

"మరేమిటి?"

"భవదీయమే."

"యే క్యా హై?"

"తమ చొక్కా..."

"అద్భుతమయిన, వెన్నపూసలాటి, జున్నుముక్కవంటి లాంగ్ క్లాత్‌ది..."

"కావచ్చు-"

"పదిహేను మాసాలు పనిచేసింది: అందులోనూ—ఆశే సహచరులు లేకుండా విశ్వాసపాత్రంగా పనిచేసింది."

"మరి రిటైరు కానీయరా?"

"అప్పుడే?"

"తను వీపుమీద దాదాపు అంగుళం మేరకు రిటైరింగ్‌కి అర్జీ పెట్టుకుంది."

"సరళ రేఖేనా?"

"ఆ. సరళరేఖే! పైగా గతవారం కుట్టబడిన రేఖకు సమాంతరం కూడానూ..."

శేషగిరి గబగబ చొక్కా విప్పేశాడు. సరోజ సూది దారం పట్టుకొచ్చి ఆ చిరుగు నిముషంలో కుట్టింది. చొక్కా తొడుక్కొని మళ్ళీ అద్దం ముందు నిల్చున్నాడు శేషగిరి. అతిడి మోహంమీద ఏదో ఆలోచన కన్పించింది.

"ఏమిటి ఆలోచిస్తున్నారూ?" అని అడిగింది సరోజ."

## రంగారావ్

"ఈ అద్దంలో కుఱ్ఱాడు ఎంచక్కా ముద్దొస్తున్నాడూ!

"ఓహో!...అంచేత?" కోమలిలా మెడను తీవిగా పైకెత్తింది సరోజ.

"ఇంత చక్కటి అబ్బాయిని ఈ ఎండలో మూడు మైళ్ళు నడిపించడమా..."

"ఏం? ఇవాళ బస్సులు లేవా?"

బస్సులు లేకేం—దివ్యంగా వున్నాయి. మనదగ్గర డబ్బులు లేవు."

"ఁ?"

"అవునండీ! అమ్మాయిగారూ" అంటూ శేషగిరి పర్సుతీసి బోర్లించాడు. భూమ్యాకర్షణశక్తి ఆ పర్సుమీద పనిచేసింది; కాని ఫలితం శూన్యం."

"మీకు కావలసింది చేశేగా" అంటూ పరుగెత్తింది సరోజ. ఆమె వెనకే వంటింట్లోకి శేషగిరీ వెళ్ళాడు.

వెంకటేశ్వరస్వామివారి హుండీని బోర్లిస్తోంది సరోజ."

"హమ్మయ్యో-దేవుడిసొమ్మే?"

"ఏమీ ఫరవాలేదండీ. మొదటి తారీఖున వడ్డీతో పడేద్దాంగా...ఇదిగో పావలా"

"పావలా ఎందుకూ?"

"సాయంకాలం రావడానికి-"

"సాయంకాలం చల్లగా నడిచి వచ్చేస్తాలే"

"ఇంతదూరం నడుస్తారా?"

"రోజూ చేస్తున్నదేగా ... చిన్నప్పుడు వాచకాలలో చదువుకోలేదూ...కాలినడక ఒక మంచ వ్యాయామము. అందుమూలమున రక్తప్రసరణ హెచ్చి కండలు బలిష్ఠము లగును..."

"చాలు చాలు...ఆఫీసు టైమవుతూంది."

"ఆ బేడ ఇలా పడేయి చాలు. మిగతాదీ రేపు పొద్దుటికి వుంటుంది." అని బెడ్ రూంలోకి వెళ్ళి ఆఖరుసారిగా అద్దంలో చూచుకున్నాడు శేషగిరి.

సరోజ మంచంక్రిందనుంచి 'షూ' జత తీసి,

"ఇవి వేసుకోరూ?" అంది.

"వాటికి మేజోళ్ళు లేవు ప్రియతమా."

"జీతం రాగానే మొదట మీకు అవసరమయిన వస్తువులన్నీ కొనుక్కోకూడదూ?"

"అలాగే! ప్రస్తుతానికి బాత్ రూమ్ చప్పల్స్ పట్టుకురా."

"వాటితో ఆఫీసుకు వెడతారా!"

"అలా 'ఆశ్చర్య' పడిపోకు. మనం వెల్గిస్తున్న గుమాస్తా గిరికి అవి చాలులే"

క్రింది పెదవిని పంటితో కొరుక్కుంటూ జోళ్ళు తెచ్చింది సరోజ.

శేషగిరి ఆఫీసుకు బయలుదేరాడు. గుమ్మందాకా సరోజ వచ్చింది.

"మీరు ఈసారి తప్పక చెప్పులజత కొనుక్కోవాలి."

"అలాగే."

"అలాగే అంటూ, ఊరుకుండిపోతారు. జీతం రాగానే నాచేతికివ్వండి. నేను కొనుక్కొస్తాను."

"అబ్బే! ఆ శ్రమ నీకెందుకూ-మాస్టూ వుండు. కనీసం సెకండ్‌హాండ్ టైర్ చెప్పులయినా కొనేస్తా."

"బాగుంది" అంది సరోజ.

"సరోజ చేతి నొకసారి గట్టిగా నొక్కి, వీధిలోకి నడిచిపోయాడు శేషగిరి.

బస్సెక్కాడు. కండక్టర్ దగ్గరకు రాగానే 'గ్లోబ్' అంటూ వెంకటేశ్వరస్వామివారి హుండీలోంచి సరోజ తీసి యిచ్చిన బేడను పర్సులోనుంచి తీసి కండక్టరుకిచ్చాడు. ఆ బేడ తీయడంలో-అసలా పర్సులో బోలెడు బేడలూ, అంతకన్నా బోలెడు అణాలూ, అర్ధణాలూ, కానీలూ అవీ ఇవీ ఎన్నో వున్నట్టూ, అందులోంచి ప్రత్యేకం ఈ బేడను బహుప్రయాసపడి తీసినట్టూ, కనుపించాడు.

"ఇవాళనుంచి టిక్కట్టు బేడ కాదండోయ్"-అన్నాడు కండక్టరు.

"ఏం?"

---

జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.

విజయవాడ వంటి ముఖ్య కేంద్రంలోనే కాక కృష్ణాతీరంలో చాలా చోట్ల పుణ్యక్షేత్రాలున్నాయి. ఈ క్షేత్రాలకు వచ్చిన యాత్రికులందరు కృష్ణవేణిలో స్నానంచేసి తమ పాప పంకిలం అంతా క్షాళితమయి పోయిందని ఆనందిస్తారు! కృష్ణవేణమ్మకు చేయెత్తి నమస్కరిస్తారు.

"కృష్ణవేణి! నమస్తుభ్యం
సర్వపాప ప్రణాశిని!
త్రిలోకీ పావన జలే!
రంగత్తుంగ తరంగిణి!"

★

# ★ ఘోష యాత్ర ★

"రేట్లు మారాయి."

"నిన్న నే చెడేగా ఇచ్చాను."

"ఇవాళనుంచి దశాంశ పద్ధతి అమలులోకి వచ్చిందండీ. టిక్కెట్టు 13 నయాపైసలు!"

"చచ్చామే—" అంది శేషగిరి మనసు. 'నీవే తప్పనితః పరం జెరుగ'—మొహంతో బస్సును కలియజూచాడు శేషగిరి. ఆఫీసు మిత్రుడు రావుగారు కన్పించారు.

"రావుగారూ! నా దగ్గర 'ఛేంజ్' లేదు. ఏదీ, మన కండక్టరుగారికో నయాపైసా ఇవ్వు కోండి" అన్నాడు శేషగిరి. రావుగారు ఇచ్చు కున్నారు.

"అమ్మయ్య" అనుకున్నాడు శేషగిరి.

విలండ్ గ్రౌండ్స్ దగ్గర బ్రిడ్జి ఎక్కుతూ, ఎక్కుతూ, ఆగిపోయింది బస్సు. డ్రైవర్ ఎంత చెప్పినా బస్సు వినలేదు. సోషలిస్టు సామాజిక వ్యవస్థకదా అని నలుగురూ కలిసి తోశారు. కాని "నాకు సోషలిజం అంటే మోజులేదుపొండీ" అంది బస్సు.

అందరూ దిగి ఆ దారి వెంబడి వెళ్ళే మరో బస్సుకోసం ఎదురుచూచారు. కానీ ఆఫీసుల వేళ కావడం మూలాన్ని బస్సులన్నీ క్రిక్కిరిసివున్నాయి. ఒక్కటి కూడా ఆగలేదు.

రావుగారు ప్రక్కకు చేరి "ఏమండీ! ఆటోరిక్షాలో వెడదామా..." అన్నారు శేషగిరితో.

"అబ్బే! ఎందుకండీ? డబ్బు దండుగా..."

"డబ్బు దండగేముందీ—మహా అయితే అర్ధరూపాయవుతుంది. చెరి పావలా ఇచ్చు కుందాం"

"అబ్బే...అహా...అది కాదు లెండి. ఈ ఆటో రిక్షాలు, టాక్సీలు—వీటిల్లో కూచుంటే నాకా పెట్రోలు వాసన గిట్ట దండీ. దోకొస్తుంది అదీ కాక ఎటూ ఇక్కడ దిగాం కనుక బుక్ హౌస్ కెళ్ళి 'సర్వీసెస్ మాన్యువల్' కాపీలొచ్చాయేమో కనుక్కొస్తా"

"ఇపుడు తొమ్మిది ముప్పావయిందండీ" అన్నారు రావుగారు.

"ఏం ఫరవాలేదు...అక్కడనుంచి సైకిలు రిక్షాలో వచ్చేస్తాలెండి. మీరు పదండి" అని త్వరత్వరగా బుక్ హౌస్ వైపు నడక సాగించాడు శేషగిరి.

పది గజాలు నడిచిన తర్వాత రావు ఆటో రిక్షాలో వెళ్ళడం చూచిన శేషగిరి 'తప్పించుకున్నారా బాబూ' అని బుక్ హౌస్ మార్గం వదిలి, ఆఫీసుదారి పట్టాడు.

పదీ ఇరవైకి ఆఫీసులో తన సెక్షనులోకి అడుగుపెట్టాడు. అటెండెన్స్ రిజిస్టర్ ఆ పాటికే ఆఫీసరు దగ్గరకు వెళిపోయింది.

"మిస్టర్ శేషగిరీ—సీనియర్ క్లర్కు అయిన మీరు ఇంత ఆలస్యంగా రావడం బాగులేదు" అన్నారు హెడ్ క్లర్కు.

"అవును అని అంగీకరించాడు శేషగిరి.

"ఏమిటి—'అవును'?"

"అంటే — బాగులేదూ—అని" అన్నాడు చెమట కారిపోతూండగా రుమాలుతో మొహం తుడుచుకుంటూ.

"మరి ఆలస్యంగా వచ్చారేం?"

"అలా ప్రాణాలు తోడేయకండి!... పెధవ బస్సు టైరుపగిలి కూచుంది"

"అలా అయితే నడిచి రావాలి."

"అపనే చేశాము."

"ఏమయినా సరే ఇకమీద ఆలస్యంగా వస్తే ఒప్పుకోను." అన్నారు హెడ్ క్లర్కు.

సాయంకాలం మూడింటికి హెడ్ క్లర్క్ గారు గిరి ప్రక్కనుంచుని తేనెలుట్టిపడగా "మిస్టర్ శేషగిరీ" అన్నారు.

"హా! తాళజాల ఈ ప్రేమ" అనుకుని "ఆ" అన్నాడు శేషగిరి.

"మన బాస్ గారి అమ్మాయికి పెళ్ళి".

"ఓహో !"

"అందుకు ఆయన మనల్నందరినీ ఆహ్వానించారు."

"థాంక్స్ !"

"మరి ఈ సందర్భంలో ఉత్తచేతులతో వెళ్ళడం బాగుంటుందంటారా,?"

"ఉహు ! ఎంతమాత్రమూ బాగుండదు. ఓ అణా పులూ, ఓ వేడ అరటి పళ్ళూ కొనుక్కు వెళ్ళవలసిందే—అన్నట్టు డిన్నరుందా ?"

"ఆ, ఆ, వుంది ... ఏం ? ఈ సందర్భంలో మన ఆఫీసుతరఫున వధువుకో చిన్న నెక్లెసు బహూకరించాలనుకున్నాం." అంటూ హెడ్ క్లర్కుగారు జేబులోంచి ఓ పొడుగాటి కాగితంతీశారు,

శేషగిరికి రానున్నది అర్థమయింది. "ఊ" అన్నాడు విరక్తితో.

"ప్రతీ క్లర్కూ అయిదేసి రూపాయిలూ ప్రతీ హెడ్ క్లర్కూ పదేసి రూపాయిలూ వేసుకుందాం. మీ పేరుకూడా వేశాం."

"అలాగే" అన్నాడు శేషగిరి ఎంగిలి మింగుతూ,

"థాంక్యూ" అని అవతల క్లర్కు దగ్గరకు వెళ్ళిపోతూ హెడ్ క్లర్కు ఇలా అన్నారు: "ఇలాంటివాటిలో మీరు వెనక్కు తీయరని నాకు తెలుసు."

"ఓహో ! అలాగాండి" అనుకుంటూ తన జేబులోంచి ఓ కాగితంముక్క తీశాడు శేషగిరి.

అది— రాబోయే మొదటి తారీఖున రాబోయే జీతాన్ని ఎలా వాడాలో, ఏమేమి కొనాలో, అని రాత్రింబవళ్ళు ఆలోచించి, అనేక సవరణలుచేసి, కొత్త తీర్మానాలకంగీకరించి తయారుచేసిన—బడ్జెట్.

దానిని అరఘంట పరిశీలించాడు.

ఆఖరుకు—అందులో ఒక ఐదురూపాయల అంకెకు ఎదుటవున్న 'చొక్కాగుడ్డ' అన్న పదాన్ని కొట్టేసి హంసపాదు పెట్టి 'పెళ్ళి బహుమానం' అని రాశాడు.

ఏదో ఘనకార్యం చేసిన వాడిలా కుర్చీలో బాగా వెనక్కు ఆనుకుని కూర్చుని 'అమ్మయ్య' అని ఒళ్ళు విరుచుకుని ఒక్కసారి ఆవలించి, గాలి పీల్చాడు.

కాస్త గాలి ఎక్కువయిందేమో, వీపు మీద చొక్కా 'పర్ర్' మంది.

"ఈ రేఖకూడా సరళమేనా ? అయినచో నిదియు సమానాంతరమేనా ?" అని "ఇంటికెళ్ళి సరోజ నడగొచ్చులే"—అనుకున్నాడు శేషగిరి. ★


## వధువు కావలెను

అందవతియు, విద్యావతియు అగు వైశ్యకన్య. ఒక ఇంగ్లీషు కంపెనీలో పనిచేయుచూ నెలకు రు. 200/ జీతం సంపాదించు 26 సం॥ల యువకునకు కావలెను వివరములతోను, ఇటీవలి ఫోటో తోను పోస్టుబాక్సు నెం. 60, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 వారికి వ్రాయగోరడమైనది.



## శరీర మర్మ శాస్త్రము

చిత్రపటములతో వెల రూ 3/- "దాంపత్య రహస్యములు" పటములతో 284 పేజీలుగలది వెల రూ. 2/- "కామకళా కోక కొక్కోకము" పటములతో వెల రూ. 1/- పోస్టేజివేరు.

D. S. మిత్రా & కో, 26 (Beat) వీధి— సౌకారుపేట, మద్రాసు.



నంజనగూడు పండితపాదివారి

జ్వరేగ్

సకల జ్వరములను అద్భుతముగా నివారించును.

క్యాటలాగ్ ఉచితము

సోలుఏజంట్లు యునైటెడ్ కన్సర్న్, మదరాసు-1.

బ్రాంచీలు: హైదరాబాదు & విజయవాడ.